నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**సైకీ**

అమెరికా అంతరిక్ష సంస్థ నాసా సైకీ వ్యోమనౌకను అక్టోబర్ 13న నింగిలోకి పంపింది. దీన్ని విలువైన లోహాలతో కూడిన ఒక 16 సైకీ అనే గ్రహ శకలంపై పరిశోధించేందుకు ప్రయోగించారు. ఈ వ్యోమనౌక ఆరేండ్లు ప్రయాణించి 2029లో 16 సైకీ గ్రహశకలాన్ని చేరుకుంటుంది. చాలా వరకు గ్రహశకలాలు రాతిమయంగానో లేక హిమమయంగానో ఉంటాయి. కానీ ఈ 16 సైకీ పూర్తిగా లోహాలతో నిండి ఉంది. దీన్ని 1852లో కనుగొన్నారు.

nipuna
Every Wednesday Free Supplement
1 నవంబర్ 2023
పేజీలు 8

5వ పేజీ తరువాయి..

6) వివాహ బంధానికి కట్టుబడి ఉండటం వల్ల స్వలింగ జంటల్లో భద్రత పెరుగుతుంది. లేకుంటే బహుళ లైంగిక భాగస్వాములు ఏర్పడి విశృంఖలత పెరుగుతుంది. సమాజానికి ఇది మరింత ప్రమాదకరం.

7) మైనారిటీ హక్కులు కూడా హక్కులే. మెజారిటీ వర్గాలు మైనారిటీల హక్కులను ప్రభావితం చేయరాదు. ఒకరకంగా చూస్తే మెజారిటీల నుంచి మైనారిటీలను, వారి ప్రయోజనాలను కాపాడటానికి రాజ్యాంగ ప్రత్యేక సంరక్షణ చేపట్టాలన్నది రాజ్యాంగ అభిమతం.

8. పెళ్లి, లైంగికత, భావోద్వేగాలు అనేవి వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన అంశాలు. వీటిపై సామాజిక అభిప్రాయాలు, మత విశ్వాసాలను రుద్దరాదు.

9) స్వలింగ వివాహాలను చట్టబద్ధం చేయడం ద్వారా పిల్లల దత్తతలు పెరిగి అనేకమంది అనాథ బాలబాలికలకు కుటుంబం లభిస్తుంది. స్వలింగ జంటలకు కుటుంబ జీవన మాధుర్యం దక్కుతుంది.

- అయితే స్వలింగ వివాహాలను వ్యతిరేకించే వాదనలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి.

1) స్వలింగ వివాహాలను చట్టబద్ధం చేస్తే క్రమంగా ఎల్‌జీబీటీక్యూ పోకడలు సమాజంలో విస్తృతి పొందుతాయి. ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో ఆధునికత పేరిట 'గే క్లబ్బులు' వంటివి విస్తృతంగా వ్యాపించాయి. కొత్తను ఒక వింతగా అనుసరించే యువతరం వీటికి ఎక్కువ ప్రభావితం అవుతారు. మద్యం, సిగరెట్లు వంటి వాటిని తొలుత చాలామంది కౌమార దశలో సరదాగా ట్రై చేసినవారే తర్వాత బానిసలుగా మారుతుండటం చూస్తున్నాం. అదే ఎల్‌జీబీటీక్యూ ధోరణుల్లో ప్రతిఫలించవచ్చు.

2) ఎల్‌జీబీటీక్యూ ధోరణులు చాలా వరకు మానసిక పరమైనవి. శారీరకపరమైన మార్పులు గల ట్రాన్స్‌జెండర్లు మినహా మిగతా ధోరణులకు అనేక పరిస్థితులు, ప్రభావాలు, సామాజిక మాధ్యమాలు, ఆధునిక పోకడలు కారణమవుతున్న సందర్భాలూ కోకొల్లలు.

3) చట్టబద్ధత లభిస్తే, మైనారిటీలుగా ఉన్న క్వీర్ వర్గం తమ సంఖ్య పెంచుకోవడానికి తమ భావజాల వ్యాప్తికి ఇతరులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించే అవకాశం ఉంది. తద్వారా మొత్తం మానవ జాతి మనుగడకే భవిష్యత్తులో ప్రమాదం ఏర్పడగలదు.

4) వివాహం, సంతానం, కుటుంబ వ్యవస్థ వంటివి మానవ ప్రత్యుత్పత్తికి నిరంతరతను, కొనసాగింపునూ ఇస్తాయి. ఆ ప్రయోజనం ప్రాథమికంగా నెరవేరని ధోరణులను సాధ్యమైనంత తగ్గించే ప్రయత్నం చేయాలి.

5) పిల్లల కోసం స్వలింగ జంటలు ఆధునిక ఐవీఎఫ్ సరోగసీ వంటి పద్ధతులను ఆశ్రయిస్తారు. తద్వారా అద్దె గర్భాలు పెరగడం వంటి సామాజిక వైపరీత్యాలకు దారితీయడంతో పాటు పుట్టిన పిల్లల హక్కులకు భంగం ఏర్పడుతుంది. బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి కనీసం రెండున్నరేళ్లు తల్లి పాలు పట్టాలన్నది వైద్యరంగం ఘోషిస్తున్న సత్యం. ఈ ఆరోగ్య హక్కును ఎల్‌జీబీటీక్యూ జంటల బిడ్డలు కోల్పోయే ప్రమాదం ఉంది (మరీ ముఖ్యంగా పురుష జంట సంతానం). ఇది భావిభారత పౌరుల ఆరోగ్యం, దేశ సౌభాగ్యంపై ప్రభావం చూపుతుంది.

6) స్వలింగ జంటల పిల్లలు ఇతర పిల్లల తల్లిదండ్రులతో పోల్చుకుని పసితనం నుంచే న్యూనతకు గురయ్యే అవకాశం ఉంది. వీరు సామాజిక వివక్షకు గురయ్యే ప్రమాదమూ ఉంది.

7) పిల్లల ఆహార అలవాట్లు, మతపర నమ్మకాలను ఎలాగైతే వారు పెరిగిన వాతావరణం ప్రభావితం చేస్తుందో అదేవిధంగా ఎల్‌జీబీటీక్యూ వ్యక్తుల పిల్లల లైంగిక ధోరణి కూడా వారి సహజత్వానికి భిన్నంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ఇది ఆ పిల్లల సహజ హక్కును దెబ్బతీస్తుంది.

8) పిల్లలకు తల్లి తమ్ముడు మామయ్య, తండ్రి తమ్ముడు బాబాయి అవుతారు. ఇలా కుటుంబ వ్యవస్థలో ఒక బాంధవ్య రీతి ఉంటుంది. అదే ఇద్దరు మగవారు లేదా ఇద్దరు ఆడవాళ్లు పెళ్లి చేసుకుంటే వారి పిల్లలకు ఏర్పడే బంధుత్వాలు తదితర అంశాల్లో అనేక సంక్లిష్ట పరిస్థితులు ఎదురవుతాయి.

9) స్వలింగ జంటల వివాహానికి చట్టబద్ధత కల్పించడం ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నది. దానికి వైయక్తిక, వారసత్వ, దత్తత, గృహహింస, పౌరసత్వం వంటి మరెన్నో చట్టాల్లో మార్పులు తేవాలి.

- స్వలింగ సంపర్కం నేరం కాదని 133 దేశాలు ప్రకటించినా, కేవలం 34 దేశాలే వారి వివాహాన్ని చట్టబద్ధం చేశాయి. అంటే విలక్షణ వ్యక్తిగత అభిరుచుల్ని గౌరవించడం అంటే వాటిని ప్రోత్సహించడం కాదు. ఏమాత్రం లోటుపాట్లు ఉన్నా ఆ విషయాన్ని తర్కంతో మధ్యేమార్గంలో పరిష్కరించడం రాజ్యం విధి.
- ఉదాహరణకు ఆత్మహత్యను నేరంగా పరిగణించడం రద్దు చేశారు. అంటే దాన్ని ప్రోత్సహిస్తున్నట్లు కాదు. సమంజసమే అయినా కారుణ్య మరణాన్ని కూడా ఏవైనా అక్రమాలు జరగవచ్చనే అనుమానంతో చట్టబద్ధం చేయలేదు.
- అయితే కారుణ్య మరణానికి పూర్వానుమతి ఇచ్చే 'ఆరోగ్య వీలునామా (అడ్వాన్స్‌డ్ మెడికల్ డైరెక్టివ్)'ను మధ్యమార్గంగా రాజ్యం అందించింది.
- ఈ విధంగా స్వలింగ జంటల వివాహాల చట్టబద్ధతకు కూడా వారి హక్కుల పరిరక్షణ దృష్ట్యా మధ్యమార్గ ఏర్పాటు చేయాల్సిన అవసరం రాజ్యంపై ఎంతైనా ఉంది.



**ఎల్‌జీబీటీక్యూ హక్కులపై గతంలో వచ్చిన కోర్టు తీర్పులు**

1) **నాజ్ (Naz) ఫౌండేషన్ వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఎన్‌సీటీ ఢిల్లీ కేసు (2009):** ఈ కేసులో కోర్టు, పరస్పర అంగీకార స్వలింగ సంపర్కాన్ని అసహజ నేరంగా భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 377 పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధం అని ప్రకటించింది. ఇది సమానత్వ హక్కు, వ్యక్తి గౌరవం, స్వేచ్ఛలకు భంగం కలిగిస్తుందని, భారత రాజ్యాంగ ప్రకరణ 14, 15, 21లను ఉల్లంఘిస్తుందని పేర్కొంది.

- వ్యక్తుల లైంగిక ధోరణి అనేది ఆ వ్యక్తుల మానసిక అస్తిత్వానికి సంబంధించిందని, దాన్ని నేరంగా పరిగణించడం అంటే అల్పసంఖ్యాకులైన వర్గాలను అణచివేయడమేనని ప్రకటించింది.

**సురేష్ కుమార్ కౌశల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (2013):** నాజ్ ఫౌండేషన్ కేసులో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఈ కేసులో కొట్టివేస్తూ ఎల్‌జీబీటీక్యూ అనేది అతి చిన్న సమూహం అని, మైనారిటీ ప్రయోజనాల కోసం మెజారిటీ అభిమతాన్ని విమర్శించలేమని పేర్కొంది. సెక్షన్ 377 ఎటువంటి ప్రాథమిక హక్కులను భంగపర్చడం లేదని, దాన్ని రద్దు చేయనవసరం లేదని పేర్కొంది.

- ఈ తీర్పు మానవహక్కుల ఉద్యమకారులు, న్యాయవాదులు, సామాజికవేత్తలు, విద్యావేత్తల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంది.

**నల్సా (నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ) వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2014) కేసు:** ఈ కేసులో ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు తమ లైంగికతను నిర్ణయించుకోవడంలో సంపూర్ణ స్వేచ్ఛ కలిగి ఉంటారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అంతేకాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ట్రాన్స్‌జెండర్ల లైంగికతకు థర్డ్ జెండర్‌గా చట్టపర గుర్తింపును ఇవ్వాలని, వారి సంక్షేమం, విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక సమ్మిళితత్వాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

**కేఎస్ పుట్టుస్వామి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (2017):** ఈ కేసులో సుప్రీంకోర్టు ఆంతరంగిక స్వేచ్ఛా హక్కు (రైట్ టు ప్రైవసీ)ను ప్రాథమిక హక్కుగా పేర్కొంది. ప్రతి వ్యక్తి తన శరీరంపై సర్వాధికారం కలిగి ఉంటాడు. లైంగికాసక్తి పూర్తిగా ఆంతరంగిక విషయం. ఇది జీవించే హక్కు (భారత రాజ్యాంగ ప్రకరణ 21)లో అంతర్భాగం అని పేర్కొంది.

**నవతేజ్ సింగ్ జోహార్, ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (2018):** ఈ కేసులో స్వలింగ సంపర్క నేరం కాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 377 ప్రకారం అసహజ లైంగిక నేరంగా పరిగణించడాన్ని రద్దు చేసింది.

- షఫీన్ జహాన్ వర్సెస్ అశోకన్ (2018), శక్తి వాహిని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2018), లతాసింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ (2006), లక్ష్మీబాయి చందరాంగి వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక (2021) కేసులు: పై కేసుల్లో న్యాయస్థానాలు, 'జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం కిందకు వస్తుందని, అది ప్రాథమిక హక్కు' అని ప్రకటించాయి.
- భారత రాజ్యాంగ ప్రకరణలు 19, 21 వర్తిస్తాయని తెలిపాయి. ప్రతి వ్యక్తికి తన జీవిత భాగస్వామిని ఎంచుకునేందుకు సంపూర్ణ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలుంటాయని వివిధ కేసుల్లో వివిధ న్యాయస్థానాలు ముక్తకంఠంతో ప్రకటించాయి.
- **దీపికా సింగ్ వర్సెస్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసు (2022):** ఈ కేసులో క్వీర్ రిలేషన్ (ఎల్‌జీబీటీ) కుటుంబాలు కూడా సాధారణ కుటుంబాల వలె భారత రాజ్యాంగ ప్రకరణ 14 ప్రకారం సమాన రక్షణ, సమాన హక్కులు కలిగి ఉంటాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ ఇతరులతో సమానంగా పొందే అర్హతను కలిగి ఉన్నాయని తీర్పు ఇచ్చింది.

మొదటి పేజీ తరువాయి

**ఎంపిక**

❖ యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలను ఉమ్మడి ప్రవేశపరీక్ష ద్వారా కల్పిస్తారు.
❖ బీఏ, బీఎస్సీ, బీఎస్సీ-బీఎడ్ అన్ని కోర్సులకూ ఉమ్మడిగానే పరీక్ష నిర్వహిస్తారు.

**ప్రోగ్రామ్ స్ట్రక్చర్**

❖ బీఏ, బీఎస్సీ కోర్సుల్లో డిసిప్లినరీ మేజర్, కామన్ కరికులం, ఆక్యుపేషనల్ ట్రాక్, ఫ్లెక్సిబుల్ కోర్సులుగా విభజించారు.

**పరీక్ష విధానం**

❖ పరీక్షలో రెండు విభాగాలుంటాయి.
❖ కంప్యూటర్ బేస్డ్ అసెస్‌మెంట్ నిర్వహిస్తారు
❖ పరీక్షలో ఇంగ్లిష్ లాంగ్వేజ్, క్వాంటిటేటివ్ రీజనింగ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.
❖ రైటింగ్ స్కిల్స్, అనలిటికల్ స్కిల్స్‌ను పరీక్షిస్తారు
❖ రీడింగ్ కాంప్రహెన్షన్‌కు 20 ప్రశ్నలు, క్వాంటిటేటివ్ రీజనింగ్‌కు 20 ప్రశ్నలు, డొమైన్ స్పెసిఫిక్ క్వశ్చన్స్‌కు 5 ప్రశ్నలు ఇస్తారు. దీంతోపాటు ఒక డిస్క్రిప్టివ్ ప్రశ్న ఇస్తారు. ఈ ప్రశ్నకు 200-300 పదాల్లో జవాబు రాయాలి.
❖ పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు
❖ ఈ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

**అర్హతలు:** సంబంధిత గ్రూప్‌లో 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం కోర్సులు చదువుతున్నవారూ అర్హులే. వయస్సు 21 ఏండ్లలోపు ఉండాలి.

**ఫీజు-రాయితీలు**

❖ అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయాన్ని బట్టి కొందరికి పూర్తిగా ఉచితం, పాక్షికంగా తగ్గింపు ఉంటుంది. ఆ వివరాలు..
❖ అభ్యర్థుల వార్షికాదాయం రూ.12 లక్షల్లోపు ఉన్నవారికి వివిధ రకాల స్కాలర్‌షిప్స్ ఇస్తారు.

**ప్లేస్‌మెంట్స్/ఫెలోషిప్స్ ప్రోగ్రామ్స్**

❖ దేశ/విదేశాల్లో ఉన్నత విద్యకు అవకాశాలు లభిస్తాయి.
❖ ఏసర్-ప్రథమ్, అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ (రీసెర్చ్ సెంటర్), సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ, క్రియేటివ్ స్కూల్, ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ థియరిటికల్ సైన్సెస్, ఐఐఏ, లీడ్ (కేరళ యూనివర్సిటీ), ఎన్‌సీఎఫ్, ఎన్‌సీబీఎస్, పీఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్, థింక్ ట్యాంక్, శ్రోకా, టీఐఎఫ్‌ఆర్, అశోకా సోషల్ ఇన్నోవేషన్ ఫర్ లైవ్లీహుడ్, అజీమ్ ఫౌండేషన్, ఎబిలిటీ, టీచ్ ఫర్ ఇండియా, సత్వ కన్సల్టింగ్, టెక్నో సర్వ్ తదితర సంస్థల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వస్తాయి.
❖ కోర్సులు పూర్తి చేసిన వారికి అసోసియేట్ క్లినికల్ ప్రోగ్రామర్, ఐఏ ఇంజినీర్, అసోసియేట్ ఎన్విరాన్‌మెంటల్ ప్రాజెక్ట్ మేనేజర్, అసోసియేట్ మల్టీమీడియా న్యూస్ ప్రొడ్యూసర్, క్లస్టర్ మేనేజర్, కాపీరైటర్, అకడమిక్ హెడ్, టీచర్, కంటెంట్ డిజైనర్, కంటెంట్ రైటర్, డేటా అనలిస్ట్, డెవలప్‌మెంట్ అసోసియేట్, ఫీల్డ్ రీసెర్చర్ తదితర ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

**ముఖ్యతేదీలు**

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 22
- **ప్రవేశ పరీక్ష తేదీ:** డిసెంబర్ 24
- **ఇంటర్వ్యూ తేదీలు:** 2024, జనవరిలో
- **వెబ్‌సైట్:** https://azimpremjiuniversity.edu.in

## యూజీ, పీజీ స్కాలర్‌షిప్స్

**సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్ స్కీమ్ నోటిఫికేషన్ విడుదలైంది.**

**పేరు:** సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్ స్కీమ్

**స్కాలర్‌షిప్స్ సంఖ్య:** 82,000 (ఫ్రెషర్స్‌కు)

- వీటిలో 50 శాతం మహిళలు/బాలికలకు కేటాయించారు.

**ఎవరు అర్హులు?**

- గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుంచి కనీసం 80 శాతం మార్కులతో ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణులు.
- ఏఐసీటీఈ/ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలో డిగ్రీ లేదా పీజీ కోర్సులు అభ్యసిస్తూ ఉండాలి.
- కుటుంబ వార్షికాదాయం నాలుగున్నర లక్షలు మించరాదు.

**స్కాలర్‌షిప్ ఎంత?**

- ఒక్కో విద్యార్థికి ఐదేండ్ల వరకు ఉపకారవేతనం ఇస్తారు.
- డిగ్రీ స్థాయిలో మూడేండ్ల పాటు ఏడాదికి రూ.12,000/- ఇస్తారు
- పీజీ స్థాయిలో రెండేండ్లపాటు ఏడాదికి రూ.20 వేలు చెల్లిస్తారు.
- బీఈ/బీటెక్ కోర్సుల్లో చేరిన వారికి మొదటి మూడేండ్లు రూ.12 వేలు, నాలుగో ఏడాది రూ.20 వేలు ఇస్తారు.

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** డిసెంబర్ 31

**వెబ్‌సైట్:** https://scholarships.gov.in